తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
19 అక్టోబర్ 2025
పేజీలు : 08



# బంద్ సంపూర్ణం

## స్వచ్ఛందంగా బంద్ పాటించిన వ్యాపార సంస్థలు

## బంద్‌లో పాల్గొన్న కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ

జనంసాక్షి -విలేకరుల యంత్రాంగం
బీసీ బంద్ ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా సంపూర్ణంగా జరిగింది. బంద్ నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు రోడ్డెక్కలేదు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, వామపక్ష పార్టీలు బంద్‌లో పాల్గొన్నాయి. బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన ఈ బంద్‌లో మేమెంతో మాకంతా రిజర్వేషన్ కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. పలుచోట్ల రాస్తారోకో నిర్వహించారు.

10



వరంగల్‌లో లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో బంద్ నిర్వహణ


పాలకుర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో



నర్సంపేటలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో..

## పత్రికా స్వేచ్ఛపై దాడి సిగ్గుచేటు



**కడెం, అక్టోబర్ 18(జనం సాక్షి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం 'సాక్షి' దినపత్రికపై కక్షసాధింపు చర్యలు సిగ్గు చేటని అఖిల పక్ష పార్టీల నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక జర్నలిస్టులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు.నకిలీ మద్యంపై సాక్షిలో వచ్చిన కథనాలకు సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి పై కేసులు నమోదు చేయడం, సాక్షి కార్యాలయ పై దాడులు చేయడాన్ని ఖండించారు. మీడియా స్వేచ్ఛ హరించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంఅక్రమ కేసులతో బెదిరింపు లకు పాల్పడడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేశారన్నారు.'సాక్షి' యాజమాన్యం, పాత్రికేయులపై పెట్టినఅక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భూషణం, జిల్లానాయకులు సతీష్ రెడ్డి, మల్లేష్, సునారికారి రాజేష్, వెంకన్న, లింగన్న,జర్నలిస్టులు రవీందర్, రమేష్, రంజిత్, వెంకటేష్, విజయ్, దశి తదితరులు ఉన్నారు.

## తాడిచర్ల హెచ్‌పీ పెట్రోలు బంకులో

# ఘరానా మోసం

- వినియోగదారులకు కుచ్చు టోపి
- విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి






**మల్హర్, అక్టోబర్ 18(జనం సాక్షి) :** తాడిచర్లలోని హెచ్‌పి పెట్రోలు బంకులో ఘరాన మోసం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన లింగంపల్లి నర్సింగరావు తన ద్విచక్ర వాహనంలో రూ 640 రూపాయల పెట్రోలు కొట్టించుకునేందుకు ముందుగానే బంక్ సిబ్బందికి డబ్బులు చెల్లించగా బంకు సిబ్బంది పెట్రోల్ గన్ ను ట్యాపరింగ్ చేస్తు డైరెక్ట్ రూ 170 నుండి రీడింగ్ మీటర్ డిసి ప్లే అవటం తో వినియోగదారుడు గమనించి నిలదీయగా పెట్రోల్ బాంక్ సిబ్బంది నిర్లక్ష్యం గా సమాధానం చెప్పాడు. దీనితో అగ్రహించిన వినియోదారుడు సిబ్బంది తో వాగ్వివాదానికి దిగారు.

వార్త మెయిన్ 7లో

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు ఘన సన్మానం

తెలుగుదేశం నేతలు



మహదేవపూర్ అక్టోబర్ 18 (జనంసాక్షి): భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబును ఆయన నివాసము లో శనివారం రోజున ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎస్టీ . ఎస్సీ .మాజీ సభ్యులు అజ్మీర రాజునాయక్ తోపాటు తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ అందె భాస్కరచారి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. స్వర్గీయమా జీశాసనసభస్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావుకు అనుచరుడుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగినాడని రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అండదండలతో రెండు పర్యాయాలుగా మహదేవపూర్ సర్పంచ్ గా,కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్గా, ఆ తర్వాత బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా మంత్రి శ్రీధర్ బాబు అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవలందించేవారని ప్రస్తుతం జిల్లా గ్రంథాలయ సమస్త చైర్మన్ గా నియమించడం బీసీలకు పెద్ద బిడ్డ వేసినట్లయిందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సహకారం తో జిల్లాలోని అన్ని మండలాల్లో గ్రంథాలయ శాఖలను ఏర్పాటు చేయించి పాఠకులను ప్రోత్సహించే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## ఎల్వోసీ అందజేత



బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి): బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలం కొత్తూరు గ్రామానికి చెందిన తోడిషం రాణి అనే యువతికి బెల్లం పల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ మూడు లక్షల ఎల్వోసీ మంజూరు చేయగా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ జలీల్ శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు. కొత్తూరు గ్రామానికి చెందిన తోడిషం రాణి కిడ్నీ సమస్యలతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సకు స్తోమత లేకపోవ డంతో మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మహ్మద్ జలీల్ దృష్టికి తీసుకురావడంతో ఆయన విషయాన్ని ఎమ్మెల్యేకు వివరించారు. ఎమ్మెల్యే వెంటనే నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకోవాలని చెప్పి మూడు లక్షల రూపాయల ఎల్వోసీ మంజూరు ఆదుకున్నారు. ఆపదలో ఆదుకున్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రశాంతంగా తెలంగాణ బీసీ సంఘాల బంద్



నెరడిగొండ అక్టోబర్ 18(జనంసాక్షి):స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బీసీ జేఏసి, భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆదేశానుసారం తెలంగాణ బంద్ లో భాగంగా శనివారం రోజున మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు,వ్యాపార సముదాయాలను మూసి వేయించి మండల భారాస నాయకులు ప్రశాంతంగా బంద్ నిర్వహించారు.అన్ని ప్రజా సంఘాలు వ్యాపారస్తులు బంద్ కు మద్దతుతో బీసీ బంద్ సంపూర్ణంగా విజయవంతమైంది.అనంతరం రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలని,9వ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు.

# జనాభాలో మేమెంతో మాకంత వాటా కావాలి

- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి
- కదం తొక్కిన మున్నూరు కాపు బిడ్డలు
- వరంగల్ పోచం మైదాన్ లో మున్నూరు కాపుల ధర్నా, మానవహారం



వరంగల్ బ్యూరో, అక్టోబర్ 18 (జనంసాక్షి) : సమాజంలో బిసిలుగా మేమెంత ఉన్నామో మాకు అంత వాటా కావాలని బిసిలలో అత్యధిక సంఖ్యలో ఉన్నటువం టిమున్నూరుకాపులునినదించారు.రాష్ట్రవ్యాప్తంగా శనివారం నిర్వహిస్తున్న బీసీ బందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని మున్నూరు కాపులంతా కలిసి వరంగల్ పోచం మైదాన్ లో ధర్నా మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మున్నూరు కాపు నాయకుడు గడ్డం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని తీర్మానం చేసిందని దీనిని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో పెట్టాలని డిమాండ్ చేశారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం మున్నూరు కాపు కోఆర్డినేటర్ పోతు కుమారస్వామి మాట్లాడుతూ సర్పంచులు ఎంపీటీసీలే కాకుండా శాసనసభ పార్లమెంట్లో కూడా 42% సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మున్నూరు కాపు యువత అధ్యక్షులు నీలం రాజు కిషోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కావాలని తీర్మానం చేసిన తర్వాత కొందరు రెడ్లు హైకోర్టులో కేసు వేసి 42 శాతాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం వల్లనే ఈ సమస్య ఉత్పన్నమైందని బీసీలు ఎంతమంది ఉన్నారో అంతమందికి వారికి వచ్చే వాటా ప్రకారం రిజర్వేషన్ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందనిఅన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన సర్వేను కేంద్రం పరిగణలోకి తీసుకుని శాసన సభ ఆమోదించిన 42% శాతం రిజర్వేషన్లు వెంటనే గవర్నర్ ఆమోదించాలన్నారుఈకార్యక్రమములో సీనియర్ మున్నూరు కాపు నాయకులు తోట తిరుపతయ్య , కామిశెట్టి కోటేశ్వరమ్మ, హరి రమాదేవి, కెడల జనార్ధన్ పద్మ,మేడిది మధుసూదన్ ,సాగర్ల శ్రీనివాస్ , కొరివి పరమేష్, మిరిపెల్లి రాజు, బండి రాజు, కర్నాల సత్యం, సూర రమేష్, కుందారపు రాజేందర్, పుప్పాల రమేష్, జూలూరి గంగాధర్, దామెర కొండ కర్ణాకర్, సోల రవి, కాశెట్టి వేణు, తోట బాలరాజు, నీలం సమ్మయ్య, సాంబరాజు వెంకటేశ్వర్లు , ఏనికంటి రాజు , మహేందర్, పొనగాల నరేందర్, గుల్లపెల్లి జగదీశ్వర్, కస్తూరి రాజు, తోట బాలరాజు , ఈటల ఉమేందర్ , రేకులపెల్లి మురళి కృష్ణ , కర్ర కుమార్ , ఇట్యాల హరికృష్ణ, ఇటల దేవేందర్ , తోటకూరి నరసయ్య , సులుగం గోపాల్ , మేడిపల్లి సమ్మిరావు , ఆకుల సందీప్ , ఆకుల కుమారస్వామి , తోగరు వేణు , తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతులు ఆన్లైన్ లో పంటలు నమోదు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ



బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి): పత్తి రైతులు తమ పంటలను ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారిణి సురేఖ సూచించారు. శనివారం ఆమె బెల్లంపల్లి మండలం అంకుశం, దుగ్నేపల్లి, రంగపేట గ్రామాల లో ఏడిఏ రాజా నరేందర్ తో కలిసి రైతులకు అవగాహనా కల్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పత్తి పంట వేసిన రైతులు తప్పనిసరిగా కపాస్ కిసాన్ అప్ ప్లే స్టోర్ ద్వారా ఇన్స్టాల్ చేసుకొని స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. పట్టా పాస్ బుక్ కలిగి రైతుల వివరాలు ఏఈఓల ద్వారా ఆన్లైన్లో పంట నమోదు చేసి ఉందన్నారు. రైతులు కేవలం సీసీఐ ద్వారా పత్తి పంట అమ్మడానికి స్లాట్ బుక్ చేసుకుంటే సరిపోతుందన్నారు. కౌలురైతులు మాత్రం ఎవరి భూమి అయితే కౌలు చేస్తున్నారో ఆ యొక్క పట్టాదారుకి ఓటీపీ వెళుతుందని, పట్టాదారు ఓటీపీ చెప్తే ఏఈఓలు రిజిస్ట్రేషన్ చేస్తారని వివరించారు. కౌలురైతే తనకు తానుగా స్లాట్ బుక్ చేసుకొని పత్తి పంటను సీసీఐకి అమ్ముకోవచ్చున్నారు. స్మార్ట్ ఫోన్ లేనివారు వేరే వాళ్ళ ఫోన్లో అప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవచ్చన్నారు. పట్టాదార్ పాస్ బుక్ కు లింక్ అయిన పాత ఫోన్ నెంబర్ పని చేయకపోతే మీకు ఓటీపీ రాదన్నారు. ఓటీపీ రాకపోతే రైతులు వ్యవసాయ విస్తరణ అధికారి సంప్రదించి ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబర్ అప్డేట్ చేసుకోవాలని వివరించారు. ఫోన్ నెంబర్ తప్పుగా ఉన్నవాటిని అప్పటికప్పుడు సరిచేస్తారని తెలిపారు. ఈనెల 21 నుండి 24 వరకు మిగతా అన్ని గ్రామాలలో ఇదేవిధంగా అవగాహన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రైతులు అవగాహనా సదస్సులను వినియోగించు కోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుద్దాల ప్రేమ్ కుమార్, ఏఈఓ శ్రీను, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆకెనపల్లి ప్రాథమిక పాఠశాలలో దీపావళి సంబరాలు



బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి): బెల్లంపల్లి మండలంలోని ఆకెనపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులతో ముందస్తు దీపావళి పండుగ సంబరాలను అంగరంగ వైభవంగా ప్రధానోపాధ్యాయురాలు జేరిపోతుల రాజేశ్వరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ దీపావళి పండుగ సంబరాలు పాఠశాలలోని విద్యార్థులందరీ చేత దీపాలను వెలిగించి పాఠశాలలో దీపావళి కాంతులను విరజింపజేసినట్లు వివరించారు. దీపావళి పండుగ వెలుగులు పిల్లలందరి జీవితాలలో జ్ఞానాల వెలుగుగా నిండి ఉండాలని, పాఠశాలలోని విద్యార్థుల అందరి చేత బాణ సంచారాలతో, కాకర వత్తులు వెలిగించి వారందరినీ ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు కుదురుపాక జ్యోతి, సత్యమ్మ , బానమ్మ, అజ్జుబి విద్యార్థులు పాల్గొన్నారు.

# నెన్నెలలో బంద్ ప్రశాంతం

బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి): బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలో బీసీ రిజర్వేషన్ల కోసం చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొన సాగింది. బంద్ ని అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించగా నెన్నెల మండలంలో మాత్రం బిఆర్ఎస్ పార్టీ నాయకులు చురుకుగా వ్యవహరించారు. నెన్నెల మండల కేంద్రంలో మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో దుకాణాల సముదాయాలను మూసి వేయించారు. పాఠశాలలు, ఆటోలు, ఇతర ప్రైవేట్ సంస్థలను బంద్ చేయించి బంద్ కు సహకరించాలని కోరారు. రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పురాంశెట్టి తిరుపతి, నాయకులు గడ్డం స్వామి గౌడ్, పూదరి అంజన్న గౌడ్, గాజు ప్రవీణ్, అరుణ్ సింగ్, దురిశెట్టి రవి, భీమరాజుల శ్రీనివాస్, సర్వర్, ఎంఏ తాజ్, ముస్కె రాము, ముస్కె లక్ష్మణ్, గుజ్జుల బనేష్, సంతోష్, చోటు, జంపాల భాస్కర్, పంజాల అంజన్న, సత్యనారాయణ, సందీప్, నందిపేట రాజం, నందిపేట నవీన్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫైలేరియా వ్యాధిపై ఇంటింటా అవగాహన



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో శనివారం వైద్య అధికారులు ఫైలేరియా వ్యాధిపై అవగాహనా క్యాంపు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలకు ఇంటింటా అవగాహన కల్పిస్తూ రక్త నమూనాలను సేకరించారు. 12 మందికి పైగా పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. జాగ్రత్తలు పాటించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని వివరించారు. ఈకార్యక్రమంలో వైద్య అధికారి లక్ష్మణ్, సూపర్ వైజర్ సుశీల, ల్యాబ్ టెక్నిషియన్ సుధాకర్, హెల్త్ అసిస్టెంట్ శివ గణేష్, ఎంఎల్హెచ్పి పూజిత, ఏఎన్ఎం లక్ష్మి, సుజాత, ఆశ వర్కర్లు రూప, లక్ష్మి, మాధవి, మమత తదితరులు పాల్గొన్నారు.

## బందులో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**ఆత్మకూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో భారత రాష్ట్రసమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశాలతో బీసీ లకు 42%రిజర్వేషన్లు అమలు చేయాలని ఆత్మకూరు మండల కేంద్రంలో బంధులో పాల్గొన్న బి ఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ లో బీసీ లకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ గవర్నర్ దగ్గర బిల్లు పెండింగులో ఉండగా అసెంబ్లీలో తీర్మానం చెల్లదని తెలిసి కూడా జి ఓ నెంబర్ 9 తీసి బిసి లను మోసం చేయడానికి కోర్టు కెక్కిందని దుయ్యబట్టారు.దమ్ముంటే పార్లమెంట్లో ఎన్ డి ఏ కూటమితో ఇండియా కూటమి కొట్లాడి బిల్లు చేసేలా ఒత్తిడి తీసుకు రావాలని మా బిసి .లకు 42%రిజర్వేషన్లు అమలయ్యేవరకు పోరాటం అగదన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు, ఆత్మకూరు మాజీ సర్పంచ్ వంగాల భగవాన్ రెడ్డి, తిరుమలగిరి సర్పంచ్ రంపీసా మనోహర్, మండల కో ఆప్షన్ మెంబర్ ఎండి అంకూస్, ఏఎంసి మాజీ డైరెక్టర్ బాషబోయిన పైడి, మాజీ ఉపసర్పంచ్ రేవూరి సంపత్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ అధ్యక్ష, కార్యదర్శిలు పాపని రవీందర్, రేవూరి సుధాకర్ రెడ్డి, తిరుమలగిరి అధ్యక్ష,కార్యదర్శిలు బూర సాంబయ్య, ఇర్సడ్ల కుమారస్వామి, పొగాకుల సంతోష్ గౌడ్,నత్తి కర్ణాకర్ ,నత్తి రవి, రాజు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**కురవి, అక్టోబర్ 19(జనంసాక్షి):** కురవి మండలంలోని ఎంపీ, యూపీఎస్ సూదనపల్లిలో ముందస్తు దీపావళి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు ధారావత్ వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మనదేశంలో జరిగే పండుగలలో ముఖ్యమైనదని,దీనిని దేశ ప్రజలందరు భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. ముందస్తు దీపావళి పండుగను పురస్కరించుకొని విద్యార్థులు ముగ్గులు వేసి, దీపాలను వెలిగించి, కాకరవత్తులు కాలుస్తూ ఆనందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నం ప్రదీప్ కుమార్, బి.బాలరాజు, అంజద్ పాషా ,కే సారంగం, బి సరోజ, ఎ .ప్రగతి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** అత్యంత ప్రాచీనమైన భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను, ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత నేటి యువతపై ఉంటుందని భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ రమణారావు తెలిపారు. భారత అడవుల, పర్యావరణ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ గ్రీన్ కార్ప్స్ వారి సౌజన్యంతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటుచేసిన క్యాంపస్ ఎకో బజార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి అనిశ్చిత వాతావరణం దృష్ట్యా పర్యావరణ రహిత, భారత సాంప్రదాయ ఉత్పత్తులతో దీపావళి పండుగను సమాజ హితం దృష్టిలో ఉంచుకొని నిర్వహించుకోవాలని సూచించారు. ప్రకృతి హితమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించాలని సూచించారు. అంతకుముందు కళాశాల విద్యార్థులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను సందర్శించారు. హస్తకళలు, చేతివృత్తులు, పేపర్ బ్యాగ్స్,గాజులు,మట్టి దీప ప్రమిదలు, తృణధాన్యాలతో చేసిన పిండి వంటకాలు, జావా, చెత్తను వేరు చేయు విధానం, వివరించే స్టాల్స్ సందేశకులందరినీ ఆకట్టుకున్నాయని విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రుక్షాన మహమ్మద్, చంద్రకళ, కవిత, కాత్య, కుమారస్వామి, ఆర్ శ్రీధర్, టీ శ్రీధర్, హైమావతి, రామచందర్, దేవేందర్, శ్రీనివాస్, వరలక్ష్మి, హనుము, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లాలో బంద్ సక్సెస్






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీసీ జేఏసీ ఇచ్చిన బంద్ శనివారం సక్సెస్ అయింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేసి దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్య కార్యాచరణ సమితి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా బంద్ ప్రశాంతంగా, సంపూర్ణంగా జరిగింది. క ఉదయం నుండే ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, టిఆర్ పి, వామపక్షాలు సహా పలు రాజకీయపార్టీల నేతలు రోడ్లపైకి వచ్చి నిరసనలు, ధర్నాలు, మానవహారాలు చేపట్టారు. భూపాలపల్లి ఆర్టీసీ డిపో వద్ద బస్సులను బీసీ నేతలు అడ్డుకున్నారు. దీంతో ఆర్టీసీ బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. రవాణా సౌకర్యం లేక ప్రయాణికులు, ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా పలు ప్రాంతాలకు ప్రైవేటు వాహనాలు యథావిధిగా నడిచాయి. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నాయకులు పైడిపల్లి రమేష్, సాంబమూర్తి, గాజర్ల అశోక్, ముంజాల రవీందర్, గట్ల రాజన్న, అందే భాస్కరా చారి, జోగు బుచ్చన్న, బర్ల గట్టయ్య, క్యాతారాజు సాంబమూర్తి, గుమ్మడి ప్రదీప్, మేకల సంపత్, అమృత అశోక్, నలిగేటి సతీష్, పోతర్ల మల్లికార్జున్, శేఖర్ నాని, మేకల రజిత, జె.పద్మ, బి.పద్మ పాల్గొన్నారు.



# ఏజీపీగా శ్రీనివాస్

**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సీనియర్ న్యాయవాది చొప్పదండి శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఏజీపీగా నియమితులైన చొప్పదండి శ్రీనివాస్ ను శనివారం బెల్లంపల్లి న్యాయమూర్తి జే ముకేశ్, సీనియర్ న్యాయవాదులు ఠాకూర్ గోపికిషన్ సింగ్, చిప్ప మనోహర్, కే బాలకృష్ణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకం శివకుమార్, ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్ ఇతర న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి జే ముఖేష్ మాట్లాడుతూ ఏజీపీగా నియమితులైన చొప్పదండి శ్రీనివాసును అభినందించారు. న్యాయవాద వృత్తిలో ఏజీపీ బాధ్యత అనేది అత్యంత గురుతరమైనదనన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో ఏజీపీది కీలకమైన బాధ్యత అన్నారు. ప్రభుత్వం అప్పగించిన ఏజీపీ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచిం చారు. ఏజీపీగా చొప్పదండి శ్రీనివాస్ నియామకం పట్ల పట్టణ ప్రముఖులు, బంధు మిత్రులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## మల్హర్‌లో బిసి బంద్ విజయవంతం

**మల్హర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీ సంఘాల జేఏసీ పిలుపు మేరకు మండలంలో శనివారం చేపట్టిన బంద్ ప్రశాంతంగా కొనసాగింది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పక్కాగ అమలు చేసి తీరాల్సిందే అని డిమాండ్ చేస్తూ అన్ని రాజకీయ పార్టీలతో పాటు బీసీ సంఘాలు, బంద్ లో పాల్గొన్నారు. దీంతో మండలంలోని విద్యాసంస్థలు సెలవులు ప్రకటించాయి. మండల కేంద్రమైన తాడిచర్ల హనుమాన్ జంక్షన్, కొయ్యూరు ప్రదాన రహదారి పై బిసి జేఏసీ నాయకులు, అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలుపడంతో ఇరువైపులా మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. వ్యాపార, వాణిజ్య సంస్థలు సైతం బంద్ కు స్వచ్ఛందంగా మద్దతుగా నిలిచాయి. అన్ని రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో శాంతియుత వాతావరణంలో ఈ బందు విజయవంతమైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ బిసి సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించొద్దు



## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించొద్దుజిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. దీపావళి పండుగ నేపథ్యంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే శనివారం భూపాలపల్లి పట్టణంలోని టపాసుల విక్రయదారుల షాపులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ టపాసులు విక్రయించాలనుకునేవారు తెలంగాణ ఎక్స్ ప్లోజీవ్స్ ఆక్ట్ 1884, ఎక్స్ ప్లోజీవ్స్ రూల్స్ 2008 ప్రకారం సరైన లైసెన్స్ పొందాలన్నారు. లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయిస్తే, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు. జనం రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలు, ట్రాఫిక్ బిజీ ఏరియా, విద్యుత్ ట్రాన్స్ఫా ర్మర్‌ల పక్కలో, పెట్రోల్ బంకుల సమీపంలో టపాసుల దుకాణాలు ఏర్పాటుచేయకూడదని, సురక్షిత, అనుమతించబడిన ప్రాంతాల్లోనే షాపులు ఏర్పాటు చేయాలని చెప్పారు.తహసిల్దార్, ఫైర్ సర్వీస్, పోలీస్ శాఖ సూచించిన ప్రదేశాల్లో మాత్రమే లైసెన్స్ ఉన్న వ్యాపారులు షాపులు నిర్వహించాలని తెలిపారు. లైసెన్స్ గడువు ముగిసినట్లయితే వెంటనే రెన్యువల్ తీసుకుని ఆ తర్వాతే విక్రయాలు కొనసాగించాలని సూచించారు.భద్రతా ప్రమాణాలు పాటించకుండా టపాసులు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణ ఉండాలని, భద్రతా నియమాలు పాటించి దీపావళిని వేడుకలు జరుపుకోవాలని ఎస్పీ కోరారు.

# మంచిర్యాలలో బీసీ జెఏసి బంద్ విజయవంతం

## నిర్మానుష్యంగా మారిన బస్టాండ్




## డిపోకే పరిమితమైన బస్సులు ప్రయాణికుల అవస్థలు

**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 18, (జనంసాక్షి)**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర బిసి జేఏసీ ఇచ్చిన బంద్ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లాలో బంద్ విజయవంతమైంది. శనివారం నాడు ఉదయం నుండి మంచిర్యాల జిల్లాలో బస్సులు డిపోకే పరిమితమైనవి. మంచిర్యాలలో 147 బస్సు లు డిపోలకే పరిమితమైనవి . ఉదయం 3.45 స్టార్ట్ కావాల్చిన బస్సు లు డిపో నుండి కదలలేదు . ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు లేక బస్టాండ్ ప్రాంగణం బోసిపోనయిది .ఖాళీ కుర్చీలతో దర్శనమిచ్చింది. ఆర్టీసీ బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ సంస్థకు ఒక మంచిర్యాల డిపో పరిధిలో ప్రతిరోజు 36 లక్షల ఆదాయం వస్తుంది . బంధు మూలంగా ఆర్టీసీకి నేడు 36 లక్షల ఆదాయం నష్టం వాటిల్లిందని చెప్పవచ్చు . ప్రయాణికులు బస్సులు లేకపోవడంతో ప్రత్యామ్నాయంగా ప్రైవేట్ వాహనాలను, ఆటోలను ఆశ్రయించారు . ఆర్టీసీ బస్సులే కాకుండా వాణిజ్య వ్యాపార సంస్థలు కూడా స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్నాయి .వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు అక్కడక్కడ షాపులు తెలిస్తే జేఏసీ నాయకులు దగ్గరుండి బంద్ చేయించారు. దీపావళి పండుగ నేపథ్యంలో బస్సులు లేక ప్రయాణికులు అనేక అవస్థలు పడ్డారు. బిసి జేఏసీ ఇచ్చిన బంద్ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మంచిర్యాల ఏసిపి ప్రకాష్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రమోద్‌రావు పట్టణంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జేఏసీ నాయకులు భారీ ఎత్తున మంచిర్యాల ఐబి నుండి బస్టాండ్ వరకు భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. బీసీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. 42% బీసీలకు రిజర్వేషన్లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాలకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు

# దాతల కోరిక మేరకు అన్నదానం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 28, (జనంసాక్షి)**బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శనివారం దాతల కోరిక మేరకు అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు అజ్మీరా మోహన్, మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం అన్నదానం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించామని, బెల్లంపల్లి పట్టణంలో అన్నమో రామచంద్ర అని అలమటించే ఎందరికో ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో దాతల కోరిక మేరకు శనివారం 351వ వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. నేటి కార్యక్రమం రాజేష్ కార్వ జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు, విజయ్ ఆటో స్టోర్స్ స్టాఫ్ బెల్లంపల్లి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. యాచకులకు, నిరుపేదలకు, కూలీలకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశామన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు గందు సంపత్, హనుమాండ్ల సువర్ణ, మల్లక్క, సిద్దమల్ల చందుపట్ల లింగమూర్తి పాల్గొన్నారు.

# కోల్ ఇండియా స్థాయిలో పథకాలు సాధించిన వారికి జీఎం కార్యాలయంలో సన్మానం



**భూపాలపల్లి అక్టోబర్ 18 (జనం సాక్షి):**అక్టోబర్ 14నుండి 16 తేదీ వరకు డబ్ల్యూ సి ఎల్ కంపనీ నాగపూర్ లో జరిగిన కోల్ ఇండియా ఇంటర్ కంపెనీ లెవల్ వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ అండ్ బాడీ బిల్డింగ్ పోటీలలో సింగరేణి సంస్థ భూపాలపల్లి ఏరియా లోని ఉద్యోగులు పతకాలు సాధించారు. భూపాలపల్లి జనరల్ మేనేజర్ కార్యాలయంలో వీరికి ఏరియా జియం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాల్వ కప్పి బహుమతులను అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ .. సింగరేణి ఉద్యోగులు తమ విధులు నిర్వర్తించడంలోనే కాకుండా క్రీడలలోనూ అత్యుత్తమ ప్రతిభ చాటడం గర్వించదగిన విషయం సంస్థ తరపున క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అన్ని విధాల సాయం ఈ విధంగానే కొనసాగుతుంది. యువ ఉద్యోగులు మహిళా ఉద్యోగులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు అన్నారు.పతకాలుసాధించిన ఉద్యోగుల వివరాలు. ఎస్.శ్రీనివాస రెడ్డి కోల్ కట్టర్ బాడీ బిల్డింగ్ 85 కేజి ల విభాగం లో బంగారు పతకం. మీర్జా యాసీన్ బేగ్ సీనియర్ అండర్ మేనేజర్ పవర్ లిఫ్టింగ్ – పురుషులు ం 120 కేజి ల విభాగం లో బంగారు పతకం. బానోత్ రమేష్ ట్రామర్ పవర్ లిఫ్టింగ్ – పురుషులు 59 కేజి ల విభాగం లో బంగారు పతకం. డి.అనుష జనరల్ అసిస్టెంట్ పవర్ లిఫ్టింగ్ – మహిళలు 69 కేజి ల విభాగం లో వెండి పతకాలు సాధిచారు. ఈ కార్యక్రమము లో ఎస్ ఓ టు జిఎం కవీంద్ర, సెక్యూరిటీ ఆఫీసర్ ,మురళి మోహన్,డిప్యూటీ పర్సనల్ మేనేజర్, గుండు రాజు,పర్సనల్ ఆఫీసర్,విశ్రాంత్, ఫారెస్ట్ అధికారి,రాహుల్ ,స్పోర్ట్స్ సూపర్వైజర్,పర్శ శ్రీనివాస్, స్పోర్ట్స్ కొర్డినేటర్, పాక దేవయ్య పాల్గొన్నారు.

# రాజకీయ కక్షల కారణంగా ఏట మధుకర్ ఆత్మహత్య

## మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి)రాజకీయ కక్షల కారణంగానే వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. శనివారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో ఏట మధుకర్ దశదినకర్మలకు హాజరై మధుకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీలు వేరైనా ఏదైనా సమస్య ఉంటే తమను సంప్రదించవచ్చని అన్నారు. ఏట మధుకర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షల కారణంగా ఒక నిరపరాధి ప్రాణం కోల్పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతని పునరుద్ఘటించారు. న్యాయం కోసం మేము ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు. న్యాయం జరగని పక్షంలో అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసులు న్యాయపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వేమనపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోళి వేణుమాధవ్ రావు, మండల నాయకులు పురాణం లక్ష్మీ కాంత్, పాక్స్ చైర్మన్ కుబిడే వెంకటేశం, మాజీ సర్పంచ్ రుద్రభట్ల లక్ష్మీ నారాయణ,మాజీ కో అప్షన్ సభ్యులు హమీద్ ఖాన్, మాజీ సర్పంచ్ కొండగొర్ల బాపు, దుర్గం సక్కుబాయి, పల్లె రమేష్ గౌడ్, గొంతుమేర, చీర్ల కొండల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ భీమయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మైనింగ్ స్టాఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## గత టీబీజీకేఎస్ అగ్రిమెంట్ వల్లనే కార్మికులకు నష్టం

### ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా



**భూపాలపల్లి, అక్టోబర్ 18 (జనం సాక్షి):**సింగరేణి యాజమాన్యం మైనింగ్ స్టాఫ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా శనివారం ఒక పత్రిక ప్రకటన లో డిమాండ్ చేశారు. మైనింగ్ స్టాఫ్ సిబ్బంది ఖాళీలను ఎప్పటికప్పుడు భర్తీ చేయకుండా ఏకకాలంలో అనేకమ ందిని రిక్రూట్ చేయడం వల్ల గతంలో ఉన్న టీబీజీకేఎస్ అగ్రిమెంట్ వళ్ళని తీవ్రమైన సమస్యలు తలెత్తుతున్నా యని పేర్కొన్నారు. గతంలో ఎలాంటి చర్చ జరగకుండా క్యాడర్ స్కీముల సవరించిన కారణంగా అనేకమంది కార్మికులు నష్టపోతున్నారని వివరించారు. యాజమాన్యం మైనింగ్ సిబ్బంది మీద చేస్తున్న వేధింపులు దాడుల కారణంగా ఫీల్డ్ నుంచి ట్రైనింగ్ చేసి మైనింగ్ సర్దార్లు ఓర్మెన్ గా పనిచేయడానికి విద్యావంతులైన కార్మికులు ముందుకు రావడం లేదన్నారు. జె ఎం ఈ టిలు గత టీబీజీకేఎస్ వైఫల్యం వల్లనే ప్రమోషన్లు పొందలేకపోతున్నారని వివరించారు. ఇప్పటికైనా యాజమాన్యం ఖాళీలు ఉంటేనే ప్రమోషన్లు అనే పద్ధతి తీసివేసి క్యాడర్ స్కీం ప్రకారం గ్రేడు ఇస్తూ ఓవర్ మాన్ ప్రమోషన్లు కల్పించాలని కోరారు. సింగరేణి వ్యాప్తంగా మైనింగ్ సిబ్బంది ఖాళీలు తీవ్రంగా ఉన్నాయని డిప్లమా చదువుకున్న అనేకమంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారని అందువల్ల మైనింగ్ స్టాఫ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని యాజమాన్యాన్ని ఆసిఫ్ భాష విజ్ఞప్తి చేశారు.

# బంద్ విజయవంతం



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి)**
బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ప్రకటించబడ్డ రాష్ట్ర బంద్ విజయవంతం అయింది. బెల్లంపల్లి నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు బంద్ కు మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. బంద్ తో బెల్లంపల్లి పట్టణంలోని వీదులన్ని నిర్మానుష్యం అయ్యాయి. పట్టణం అంతా కర్ఫ్యూని తలపించింది. అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు ప్రకటించి బంద్ లో పాల్గొన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ, సిపిఐ, సిపిఎం, టీడీపీ, టీఆర్పీ, ఇతర ప్రజా సంఘాలు న్యాయపరమైన బీసీ రిజర్వేషన్లపై ఉద్యమం చేయనున్నట్లు నాయకులు పేర్కొన్నారు. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ గుండేటి నరేందర్‌కు అస్వస్థత




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** బీసీ రిజర్వేషన్ కోసం రాష్ట్ర బంద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ పోచమైదాన్ సెంటర్‌లో నిర్వహించిన ర్యాలీలో 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ ఆకస్మికంగా అస్వస్థతకు గురయ్యారు. ఈ క్రమంలో ఆయన అక్కడికక్కడే పడిపోవడంతో కాంగ్రెస్ నాయకుడు ఎల్. శ్రీనివాస్, బస్వరాజు సారయ్య సహకారంతో వెంటనే సిపీఆర్ చేసి, ఆయనను కారులో సమీపంలోని సంరక్ష హాస్పిటల్‌కు తరలించారు.నరేందర్‌ను వైద్యులు పరీక్షించి ప్రస్తుతం ఆయన ఆరోగ్యం స్థిరంగా ఉందని తెలిపారు.

## మెగా రక్తదాన శిబిరాన్ని జయప్రదం చేయండి

- కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్
- ఎస్ఐ 2 రాజన్ కుమార్

**మల్హర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** ఈ నెల 21 న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా భూపాలపల్లి జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో భూపాలపల్లి లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2 రాజన్ కుమార్ లు తెలిపారు. మండలంలోని యువత, ప్రజలు రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్త దానం అనేది అన్ని దానాల్లోకెల్లా మహాదానమని పేర్కొన్నారు. ఆపద సమయంలో, రోడ్డు ప్రమాదాల్లో ఎందరికో రక్తం అవసరముటుందని, అలాంటి వారికి రక్తం దానం చేయడం వారి ప్రాణాలను నిలబెట్టిన వారమవుతామని అన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేసిన

### ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనాపూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఎస్సీ కాలనీ లో చింత వెంకటయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ,బాధితకుటుంబానికి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సింగపురం దయాకర్,సింగపురం నాగయ్య, సింగపురం రమేష్ కుమార్, చింత తిరుపతి, చింత శ్రీను, చింత జగదీష్, గట్టు చిరంజీవి, చింత సామెలు, చింత బబ్బులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అభిమానంతో రక్తదానం



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి):** చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ జన్మదినం సందర్భంగా పార్టీ యువ నాయకులు శనివారం రక్తదానం చేసి తమ అభిమానం చాటారు. నియోజకవర్గంలో యువతను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ బాల్క సుమన్ అండగా నిలుస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గాంధారి మైసమ్మ ఆలయంలో పార్టీ సీనియర్ నాయకులు బాల్క సుమన్ పేరున అర్చన చేయించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, నాయకులు రామిడి కుమార్, మాజీ కౌన్సిలర్లు జిలకర మహేష్, పోగుల మల్లయ్య, ఓదెలు, అనిల్ రావు, నాయకులు సదానందం, భూమయ్య గౌడ్, కుమార్, గురవయ్య, మీనయ్య, యువ నాయకులు ఆర్నె సతీష్, ఎర్రబెల్లి మూర్తి, నరేష్, పాల్గొన్నారు.

# రాజకీయ కక్షల కారణంగా ఏట మధుకర్ ఆత్మహత్య

### మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి):** రాజకీయ కక్షల కారణంగానే వేమనపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆరోపించారు. శనివారం ఆయన బెల్లంపల్లి నియోజకవర్గం వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామంలో ఏట మధుకర్ దశదినకర్మలకు హాజరై మధుకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీలు వేరైనా ఏదైనా సమస్య ఉంటే తమను సంప్రదించవచ్చని అన్నారు. ఏట మధుకర్ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ కక్షల కారణంగా ఒక నిరపరాధి ప్రాణం కోల్పోయాడని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయడం ప్రభుత్వ బాధ్యతని పునరుద్ఘటించారు. న్యాయం కోసం మేము ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని అన్నారు. న్యాయం జరగని పక్షంలో అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా పోలీసులు న్యాయపరమైన చర్యలు తీసుకొని బాధిత కుటుంబానికి న్యాయం చేయా లని డిమాండ్ చేశారు. ఆయన వెంట వేమనపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోళి వేణుమాధవ్ రావు, మండల నాయకులు పురాణం లక్ష్మీ కాంత్, పాక్స్ చైర్మన్ కుబిడే వెంకటేశం, మాజీ సర్పంచ్ రుద్రభట్ల లక్ష్మీ నారాయణ,మాజీ కో అప్షన్ సభ్యులు హమీద్ ఖాన్, మాజీ సర్పంచ్ కొండ గొర్ల బాపు, పల్లె రమేష్ గౌడ్, గొంతుమేర, చీర్ల కొండ ల్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ భీమయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వవల్సిందే

### – ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాల్సిందేనని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ బీసీ సంఘాల జేఏసీ శనివారం నిర్వహించిన బంద్ లో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని హనుమాన్ ఆలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కొరకు సర్వే నిర్వహించి శాసన సభలో ఏకగ్రీవ తీర్మానం చేసి ఆర్డినెన్స్ ను గవర్నర్ కు పంపించడం జరిగిందన్నారు. బీసీలకు 42 శాతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇస్తే ప్రజలు కాంగ్రెస్ వైపు ఉంటారనే దురుద్దేశంతో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గవర్నర్ ను మధ్యలో అడ్డు పెట్టుకొని నాటకం చేస్తుందని విమర్శించారు. అందుకే గవర్నర్ అట్టి ఆర్డినెన్సును ఎటు తేల్చకుండా పెండింగులో పెట్టారని అన్నారు. దీనికీ ముఖ్య కారణం కేంద్రలో ఉన్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వమే అని విమర్శించారు. మాకు కోర్టుల మీద గౌరవం, నమ్మకం ఉందని, కావునా బీసీ లందరూ ఏకమై కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకరి రామచంద్రయ్య, పిసిసీ సభ్యులు చల్లూరి మధు, పిప్పాల రాజేందర్, దాట్ల శ్రీను, పెరుమాండ్ల తిరుపతి, నాగపూరి సమ్మయ్య, ముంజాల రవీందర్, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

### అక్కెనపల్లి బాలరాజు

**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామం లోబిపండుగ రాజు గుండెపోటుతో, తెల్జురి ఎల్లమ్మ అనారోగ్యం ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అక్కెనపల్లి బాలరాజు శనివారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం గ్రామానికి చేరుకొని మృతుల కుటుం బాలను పరామర్శించారు.బాధితకుటుంబాలకు మనో ధైర్యాన్ని అందివ్వడమే ధ్యేయంగా పండుగ రాజు, తెల్జురి ఎల్లమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి, అట్టి కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 100 కిలోల బియ్యం అందిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కెనాపెల్లి భిక్షపతి, మేకల మలేష్ యాదవ్, ఎడమ కట్టమల్లు, దాసరి మొండాయ్య, మరపాక మనోహర్, సాదం కుమార్, ఎడమ కుమార్, ఎడమ రమేష్,లునావత్ జయపాల్,పిడుగు రవి యాదవ్,గుగులోత్ సమ్మన్న, సాయిరెడ్డి బాలరాజు, నీల కుమార్,నీలా శ్రీను, పెరబో యిన కుమార్ యాదవ్,కుంబోజు సాంబరాజు,దాసరి యాదగిరి యాదవ్, ఎసర్ల సాంబరాజు యాదవ్,బండ రాకేష్, ఎడమ బీమి,తెల్జురి రాజు,వేముల కుమార్, ముంత ఆంజనేయులు, తెల్జురి సాగర్,యర కుమురయ్య పాల్గొన్నారు.



## మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన



**బెల్లంపల్లి, అక్టోబర్ 18, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలోని ఏఎంసీ మైదానంలో శనివారం జాబ్ మేళా ఏర్పాట్లను సింగరేణి మందమర్రి జీఎం ఎన్ రాధకృష్ణ పరిశీలించారు. ఈసందర్భంగా జీఎం రాధకృష్ణ మాట్లాడుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి సీఎండీ బలరాం ఆదేశాల మేరకు ఈనెల 26న మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ, నోబల్ ఎంపవరమెంట్, వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళా 2025 ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాకు, మందమర్రి, బెల్లంపల్లి పరిసర ప్రాంతాలలోని సుమారు 7000 మంది నిరుద్యోగ యువత రానున్నట్టు ఆయన సూచన ప్రాయంగా తెలియచేశారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏఎంసీ మైదానాన్ని పరిశీలించారు. ఈ జాబ్ మేళాకు వచ్చే ప్రతి ఒక్కరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా, తగు జాగ్రత్తలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు పలు సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జి.ఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎంఎఫ్ అండ్ ఏఆర్ విఎస్ఆర్కె ప్రసాద్, విటిసి మేనేజర్ శంకర్, డీజీఎం ఈ అండ్ ఎం దూప్ సింగ్, సివిల్ ఎస్ఈ రాము, ఏరియా సర్వే ఆఫీసర్ బి దేశాయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్‌ల బంద్



**పెంచికల్ పేట్ అక్టోబర్ 18,(జనంసాక్షి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ లకు 42 శాంతం, రిజర్వేషన్ ల కల్పనపై, హైకోర్టు ఇచ్చిన స్టేను నిరసిస్తూ, బీసీ సంఘాల ఆధ్వర్యంలోబంద్ కు మద్దతుగా పెంచికల్ పేట్ మండలంలోని, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలు, దుకాణాలను, అన్ని పార్టీల నాయకుల ఆధ్వర్యంలో శనివారం రోజున బంద్ చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.బీసీ ల రిజర్వేషన్ ల విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బంద్ విజయవంతం



**రామకృష్ణాపుర్, అక్టోబర్ 18(జనంసాక్షి):** బి.సి. జాక్ ఇచ్చిన రాష్ట్ర బంద్ పట్టణంలో విజయవంతం అయింది. బంద్ కు మద్దతు తెలుపుతూ సిపిఐ పార్టీ, పలు కుల సంఘాల నాయకులు పట్టణ పుర వీధుల గుండా ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోర్టు ఇచ్చిన స్టేను వెంటనే రద్దు చేసి బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో అన్ని పార్టీల ఎమ్మెల్యేలు బిసి బిల్లుకు ఆమోదం తెలిపి గవర్నర్ కు పంపిస్తే ఎందుకు ఆమోదం తెలుపడం లేదని ప్రశ్నించారు. బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పార్లమెంట్ లో బిసి బిల్లు ఆమోదం తెలుపడానికి కృషి చేయాలని కోరారు. బంద్ కు సహకరించిన వర్తక, వాణిజ్య వ్యాపారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, జిల్లా సమితి సభ్యులు పౌల్, నాయకులు సాంబయ్య, రాజు, రాజన్న, రవి, రాములు, రాయలింగు, పలు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బీసీ ఐకాస ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతం



**భూపాలపల్లి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బందు ప్రశాం తం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిసి ఐకాస నిర్వహించిన బీసీ బందుకు మద్దతుగా ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు, కుల సంఘాలకు బీసీ సంఘాలకు ధన్యవాదాలు తెలుపుతూ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ఐకాస నాయకులు మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోర్టు స్టే విధించడం ద్వారా కొంతమంది అగ్రవర్ణాల నాయకులు కోర్టులోకి వెళ్లి అడ్డుకోవడం ద్వారా ఆగిపోయిన రిజర్వేష న్లు కల్పించాలని. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ధర్నాలో 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో కల్పించాలని జిల్లాలో స్వచ్ఛందంగా బందులో పాల్గొన్న వర్తక వ్యాపారులకు ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో బీసీలకు మా వంతు మా వాటా కావాలని ఇది ఆరంభం మాత్రమే రానున్న రోజుల్లో మా వాటా కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ గ్రామ గ్రామాన ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ బీసీల ను ఐక్యం చేస్తూ విద్యా ఉద్యోగ రాజకీయ ఆర్థిక రంగాలలో మా వాటాను సాధిం చుకునేంతవరకు బీసీ ఐకాస పోరాడుతుందని ఇప్పటివరకు నష్టపోయింది చాలు ఇక నష్టపోవడానికి బీసీలు సిద్ధంగా లేరని ఇకనైనా మేల్కోవాలని బీసీలు ఐక్యం కావాలని ప్రతి ఇంటి నుంచి ఒక బీసీ ఉద్యమంలో పాల్గొనాలని సూచించారు.

# బీసీ బంద్ విజయవంతం

- మద్దత్తు తెలిపిన బిజెపి
- సహకరించిన వ్యాపార వాణిజ్య సంస్థలు



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 18(జనంసాక్షి):-** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన బీసీ రిజర్వేషన్ బంద్ వెంకటాపురం మండలంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలో భారీ ఎత్తున బిజెపి నాయకులు, బీసీ సంఘాల నాయకులు, శివాలయం దగ్గర నుండి కనకదుర్గమ్మ గుడి వరకు ర్యాలీగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. అంబేద్కర్ సెంటర్ ప్రధాన రహదారి పై బైటాయించి సుమారు మూడు గంటలు నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు 42% శాంతం రిజర్వేషన్ కొరకు బీసీ బంద్ ప్రకటించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు ర్యాలీలు నిరసనలు తెలిపారు. 52%శాతం ఉన్నటువంటి బీసీలకు 42%శాతం రిజర్వేషన్ కల్పించకపోతున్న ప్రభుత్వం పాలకులకు మహక్కులు మాకు కల్పించే వరకు పెద్ద ఎత్తున ఉద్యమాలు చెప్పడతామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% శాతం అసెంబ్లీ తీర్మానం చేసినప్పటి కొంతమంది అగ్రకుల నాయకులు కోర్టు కు వెళ్లడం వల్ల హైకోర్టు రిజర్వేషన్ ని కొట్టి వేయడం జరిగిందని అన్నారు. సుప్రీం కోర్టు కు వెళ్ళినప్పటికి సుప్రీం కోర్టు కొట్టివేసి పాత పద్దతిలోనే ఎలక్షన్ వెళ్లాలని జీవో ఇవ్వడం బీసీ సంఘాలకు తీరని అన్యాయం జరిగిందని అన్నారు. బీసీ బంద్ కు మద్దత్తు తెలిపిన బిజెపి పార్టీ కి, బిఆర్ ఎస్ పార్టీకి, సీపీఐ పార్టీ కి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, శాంతియుతంగా జరుగుటకు పోలీస్ ప్రొటక్షన్ ఇచ్చి సహకరించిన ఎస్సై కె తిరుపతి రావు, పోలీస్ సిబ్బంది కి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిజెపి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సాధనపల్లి విజయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ నెంబర్ బొల్లె సునీల్,వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్, తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ సాదించేవరకు కాంగ్రెస్ పోరాడుతుంది

- డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు



**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 18,(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బీసీ కులాలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయ పదవులలో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, నిర్మల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు శ్రీహరి రావు నాయకత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుచరులు, బీసీ సంఘ ప్రతినిధులు బంద్‌లో పాల్గొన్నారు.శ్రీహరి రావు జిల్లా కేంద్రంలోని ప్రధాన వ్యాపార సముదాయాలు, మార్కెట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, దుకాణాలు, హోటల్ యాజమాన్యాలను సందర్శించి బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు. ఆయనతో పాటు పలు కాంగ్రెస్ నాయకులు, బీసీ సంఘ ప్రతినిధులు వ్యాపారులను కోరారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ"బీసీ కులాలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నా, వారికి తగిన రిజర్వేషన్లు లభించడం లేదని. బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వడం కేవలం హక్కు మాత్రమే కాదు సామాజిక న్యాయానికి ప్రతీక. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వెనుకబడిన వర్గాల పక్షాన నిలిచింది, భవిష్యత్తులో కూడా బీసీ హక్కుల కోసం పోరాటం కొనసాగిస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ సోమ్ భీం రెడ్డి,. బిసి సంఘ నాయకులు పొన్నం నారాయణ గౌడ్, అనుముల భాస్కర్. కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, సేవాదళ్, బీసీ సెల్ నాయకులు కార్యకర్తలు, బీసీ రిజర్వేషన్ సాధనకు నినాదాలు చేశారు.

# వరంగల్లో బీసీ బందు ప్రశాంతం

- బందులో పాల్గొన్న రాజకీయ పార్టీలు, కుల సంఘాలు
- 42% రిజర్వేషన్లు కల్పించాలంటూ డిమాండ్



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చట్ట ప్రకారం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన బిసి బంద్ వరంగల్ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా కొనసాగింది. ఈ బందులో అధికార కాంగ్రెస్ పార్టీతో పాటు బిజెపి, తో పాటు ఇతర వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో బంధు కార్యక్రమాన్ని నిర్వహించారు.అదేవిధంగా బీసీ కులాలకు చెందిన మున్నూరు కాపు, పద్మశాలి పలు కులాలకు చెందిన నేతలు కూడా ఈ బందులో పాల్గొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలంటూ నినాదాలు చేశారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలలో ప్రజలు స్వచ్ఛందంగా బందులో పాల్గొనడం కాకుండా పాఠశాలలు కళాశాలలు బస్టాండ్ పెట్రోల్ బంకులు మొదలైన వ్యాపార సముదాయాలు బంద్ చేశారు జనాభా ప్రాతిపదితంగా బీసీలకు న్యాయబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లను చట్టపరం చేయాలని రాజ్యాంగం లోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి బీసీలకు స్థానిక సంస్థలలో అలాగే ఎమ్మెల్యే కోటాలో ఎంపీల కోటాలో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ఈ సందర్భంగా బీసీ నేతలు వివిధ రాజకీయ పార్టీ నేతలు డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా బీసీలకు అన్యాయం జరుగుతుందని వారు అన్ని రంగాలలో ఎదగకుండా ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలో ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కాంగ్రెస్ నాయకులు , రాజనాల శ్రీహరి, కరాటే ప్రభాకర్, జి నరేందర్ తదితరులుర్యాలీనిర్వహించారు.అదేవిధంగా వామపక్ష పార్టీ నేతలు ముఖ్యర రామస్వామి రాచర్ల బాలరాజు, పెద్దారపు రమేష్, రాజేందర్, సాగర్, యాదగిరి తదితరులు కూడా బీసీ రిజర్వేషన్ల కోసం ర్యాలీ నిర్వహించారు. బిజెపి నాయకులు గంటా రవికుమార్, కుసుమ సతీష్, వన్నాల శ్రీరాములు, రత్నం సతీష్ ష, హరి శంకర్ మొదలైన వారు కూడా బీసీ రిజర్వేషన్ల కోసం బందులో పాల్గొని నలభై రెండు శాతం రిజర్వేషన్ కల్పించాలంటూ డిమాండ్ చేశారు.అదేవిధంగా మున్నూరు కాపు వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి పోతు కుమారస్వామి ఆధ్వర్యంలో తోట తిరుపతయ్య, కెడల జనార్ధన్ పద్మ, మేడిపల్లి సమ్మారావు, పరమేశ్వర్, రాజ్ కిషోర్, సోలా రవి, జూలూరి గంగాధర్ మొదలైన వారు పాల్గొని పోచం మైదాన్ సెంటర్ వద్ద ధర్నా మానవహారం నిర్మించారు. బీసీలకు 42 శాతం వాటా దక్కేవరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు నినదించారు.



## స్థానిక సంస్థలలో బీసీలకి 42 శాతం శాతం రిజర్వేషన్లు కల్పించాలి: గూట్ల తిరుపతి



**చిట్యాల,అక్టోబర్ 18( జనం సాక్షి ):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని చిట్యాల మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు శనివారం మండలంలోని వ్యాపార వాణిజ్య, షాపులను మూసి వేయించి బంధులో పాల్గొన్నారు.అనంతరం భారీ సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గూట్ల తిరుపతి మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్నికల ముందు రాహుల్ గాంధీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని ఇచ్చిన మాటకు బీజేపీ అడ్డుపడటం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర బీసీ జేఏసీ ఐక్య కార్యాచరణ సంఘం తీసుకున్న నిర్ణయం ప్రకారంగా ఈరోజు రాష్ట్ర బంద్ లో పాల్గొన్నానని చెప్పారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి 42 శాతం బీసీ రిజర్వేషన్ పార్లమెంట్లో బిల్లు పెట్టి పాస్ చేయించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య,చిలుకల రాయకుమురు, ఏకు రవి, గడ్డం కొమురయ్య,తడుక కుమార్,బుర్ర శ్రీనివాస్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లకొండ కుమార్,చిలుముల రాజ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ సాధన కోసం



**పెద్దవంగర అక్టోబర్ 18(జనం సాక్షి )**తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని. బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ అన్నారు శనివారం మండల కేంద్రంలో రాష్ట్ర అఖిలపక్షం పిలుపుతో రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆదేశాల మేరకు.బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో బీసీ బంద్' కార్యక్రమం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ బంద్ కు మద్దతుగా.శాంతియుతంగా షాప్ లను, పాఠశాల లు, బంద్ చేపించి విజయవంతం చేశారు. భాగంగా శ్రీరామ్ సంజయ్ కనుకుంట్ల వెంకన్న మాట్లాడుతూ.42% %దీష% రిజర్వేషన్ చట్టభద్దత కల్పించాలని.. చట్టభద్దత కల్పించి రాజ్యాంగం లో 9 వ షెడ్యూల్ చేర్చిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ,మాజీ ఫాక్స్ చైర్మన్ పాలకుర్తి యాదగిరి రావు,దుంపల సమ్మయ్య,వేముల రఘు,విశ్వనాదుల జ్ఞానేశ్వర చారి,సల్దండి సుధాకర్,యండి ముజిబుద్దీన్,పసులేటి వెంకటరామయ్య,పులిగిల్ల పూర్ణచందర్,బొడ్డుపెల్లి అశోక్,అనపురం రవి,ఆర్ కుమారస్వామి,రెడ్డబోయిన గంగాధర్,కుకట్ల వీరన్న,కేశబోయిన కుమారస్వా మి,నిమ్మల విజయశ్రీనివాస్, శ్రీరాం రాము,కోట అశోక్,మొరిగడుదుల శ్రీనివాస్,ఎదునూరు లక్ష్మయ్య, చిలుక ఆవుల కొంరెల్లి,కోతి రాజు,చింతల భాస్కర్,పటేల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు...

## రిజర్వేషన్ ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం

### బిసి నాయకుల డిమాండ్

**గంగారం అక్టోబర్ 18 (జనం సాక్షి)**రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తు న్నాయి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండగాని శ్రీధర్ హెచ్చరించారు. గంగారం మండల కేంద్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా కొనసాగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా కొనసాగింది.గంగారం మండల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణాలను బంద్ బంద్ చేయించారు. బీసీలకు మద్దతుగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కొందరు నాయకులు దీనిని కావాలనే నానబెట్టారని వెల్లడించారు. బీసీలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఘాటుగా విమర్శించారు. తక్షణమే బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందేలా కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల్ నాయకులు గిరగాని ప్రవీణ్, జున్ను అశోక్, ఈసం అశోక్, యాప అశోక్, బిసి సంఘాల నాయకులు ఆయా పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం



**చిట్యాల, అక్టోబర్ 18( జనం సాక్షి)**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నాటకమాడుతున్నదని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి చింతల రజినీకాంత్ విమర్శించారు.ఈమేరకు శనివారం బిజెపి మొండి వైఖరిని నిరసిస్తూ మండలంలోని శాంతినగర్ గ్రామం రహదారిపై నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకవైపు కేంద్రంలో బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆర్డినెన్స్‌ను అడ్డుకుంటుందని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే పూర్తి బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు వ్యతిరేకంగా పోరాడితేనే బీసీ రిజర్వేషన్ల పైన స్పష్టత వస్తుందని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేసిందన్నారు. అసెంబ్లీలో అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో ఏకగ్రీవంగా ఆమోదించి బిల్లును కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని వివరించారు. ఆర్నెల్లైనా కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదని చెప్పారు. రాష్ట్ర మంత్రివర్గం ఆర్డినెన్స్‌ను ఆమోదించి గవర్నర్‌కు పంపిస్తే దాన్ని కూడా కేంద్రానికి పంపించారని గుర్తు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 9 ని విడుదల చేసిందన్నారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ పై చట్టబద్ధత చేసి అమలు చేయాలన్నారు. శనివారం జరిగిన బంద్ కు మద్దతిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్ ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం

### బిసి నాయకుల డిమాండ్....



**పెద్దవంగర,అక్టోబర్ 18( జనంసాక్షి )**రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు బీసీలను చిన్న చూపు చూస్తున్నాయి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తోటకూరి శ్రీనివాస్ హెచ్చరించారు.శనివారం మండల కేంద్రంలో బీసీ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర బంద్ సంపూర్ణంగా కొనసాగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని మండల నాయకులు పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొని ప్రధాన రోడ్లపై ఉన్న దుకాణాలను బంద్ చేయించారు. బీసీలకు మద్దతుగా నినాదాలు చేశారు.
ఈ సందర్భంగా తోటకురి శ్రీనివాస్ మాట్లాడుతూ. బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతమైందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఎప్పటి నుండో ప్రచారంలో ఉందని, కొందరు నాయకులు దీనిని కావాలనే నానబెట్టారని వెల్లడించారు. బీసీలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతామని ఘాటుగా విమర్శించారు. తక్షణమే బీసీ బిల్లు పార్లమెంట్లో ఆమోదం పొందేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్ర బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగు మురళి, చిలుక దేవేంద్ర, పూర్ణచందర్ , వేణు, సీతారాం నాయక్,బిసు హరికృష్ణ, జాటోత్ వెంకన్న, వినోద్, యాకన్న , సతీష్, చిలుక సంపత్ ,మహేష్, శ్రీనివాస్, భద్రయ్య సంపత్, పవన్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి శాల్వాతో సన్మానించారు

**పెద్దవంగర అక్టోబర్ 18(జనం సాక్షి )** ఇటీవల ఎంబీబీఎస్ ఫలితాలలో ర్యాంకు సాధించిన మండలంలో వడ్డేకొత్తపల్లి గ్రామానికి చెందిన జీలకర్ర పరుశు రాములు కూతురు జీలుకర వంశిక. సాధించారు.ఖమ్మం మమతా మెడికల్ కాలేజ్ జాయిన్ అయినా ఈ సందర్భంగా నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు ,అరుంధతి దంపతులు మరియు తన్నీరు వెంకటేశ్వర్లు, లక్ష్మమ్మ, దంపతులు ఆశీర్వదించి మొదటి సంవత్సరం పుస్తకాలు ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు.తరువాత విద్యార్థిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చట్టు యాకన్న జిలుకర మణి, తదితరులు పాల్గొన్నారు.



## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సంపూర్ణంగా కొనసాగిన బంద్



**గణపురం ,అక్టోబర్ 18 (జనం సాక్షి ):**బీసీ లకు 42% రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఘనపురం మండలకేంద్రంలో కొనసాగిన బంద్‌సంపూర్ణ మద్దతు తెలిపి స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్న విద్యాసంస్థలు, పట్టణ వ్యాపారవేత్తలు.బీసీ జేఏసీ జిల్లా కన్వీనర్ పోతర్ల మల్లికార్జున్ యాదవ్ మండల కన్వీనర్ బత్తిని శివ శంకర్ గౌడ ఆధ్వర్యంలో జరగగా ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, బీసీ జేఏసీ జిల్లా యువజన నాయకులు పోశాల మహేష్ గౌడ్, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు మార్క కుమార్ గౌడ్, జిల్లా యువజన నాయకులు ఓరుగంటి కృష్ణ, బీసీ సంఘం నాయకులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు చాడ కిష్టస్వామి, కళాకారుల సంఘం జిల్లా నాయకులు ఇంజపెల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రత్నం రవి, డీఎస్పీ జిల్లా కార్యదర్శి కండె రవి, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, ముదిరాజ్ యువ నాయకులు బోళ్ళ శ్రీకాంత్, రజక సంఘం జిల్లా నాయకులు నేరెళ్ల రాజు, ఏగోళం రమేష్ గౌడ్, కాంబత్తుల ప్రభాకర్, మైనార్టీ జిల్లా నాయకులు సైదు, మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య, బొడిగ సుధాకర్ గౌడ్, డీఎస్పీ మండల కన్వీనర్ కుర్రి స్వామినాథన్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాలో బంద్ ప్రశాంతం

- బీసీ బంద్ కు మద్దతు పలికిన పలు ప్రధాన పార్టీలు
- బీసీ బిల్లు పట్ల బీజేపీకి చిత్త శుద్ధి లేదని కాంగ్రెస్ నేతల విమర్శలు



**ఆదిలాబాద్ ప్రతినిధి. (జనంసాక్షి):** బీసీలకు 42% రిజర్వేషన్ సాధన కోసం చేపట్టిన బంద్ శనివారం ప్రశాంతంగా కొనసాగింది. ఈ బంద్ కు బీజేపీ, బీఆరెస్, పార్టీలు సైతం మద్దతు పలికాయి. బంద్ కారణంగా ఆర్టీసీ బస్సులు ఎక్కడికక్కడే నిలిచి పోయాయి. వ్యాపారులు తమ షాపులను స్వచ్చందంగా మూసి వేసి బంద్ కు సహకరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికిష్టం లేదని అందుకే ఇక్కడ గవర్నర్ సంతకం పెట్టకుండా అక్కడ పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టకుండా అడ్డుకుంటుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి విమర్శించారు. బీసీ జేఏసీ పిలుపునిచ్చిన బంద్ కు సంఘీభావంగా ఆయన పట్టణంలో పార్టీ శ్రేణులతో కలిసి బైక్ ర్యాలీ లో ఆయన పాల్గొన్నారు. కైలాష్ నగర్ లోని ప్రజా సేవాభవన్ నుండి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లగుండా కొన సాగింది. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ లో పాస్ చేయించిన 42 శాతం బిల్లుకు గవర్నర్ సంతకం పెట్టుంటే ఇంత జరిగేది కాదన్నారు.బీసీల పట్ల బీజేపీ కి ఏమాత్రం చిత్త శుద్ధి ఉన్నా బిల్లు పాసయ్యేలా చూడాలన్నారు. బీఆర్ ఎస్.కు బీసీలపై ప్రేమ ఉంటే బిల్లుపై కేంద్రంతో కొట్లాడాలన్నారు.బీజేపీ కారణంగా బీసీల ఆశలన్నీ అడియాశలయ్యాయని, ఇటు హైకోర్టులో అటు సుప్రీంకోర్టులో కూడా ఈ బిల్లు అమలు కాకుండా కుట్ర పన్నుతుందన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలయ్యేవరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గిమ్మసంతోష్, అల్లూరి అశోక్ రెడ్డి,కొండా గంగాధర్, గుడిపెల్లి నగేష్, చరణ్ గౌడ్, పత్తి ముజ్జు, సామ రూపేష్ రెడ్డి, దొగ్గలి రాజేశ్వర్,సంద నర్సింగ్, రాజు, బండారి సతీష్, రామ్ కుమార్, బొమ్మకంటి రమేష్, అల్చెట్టి నాగన్న, దాసరి ఆశన్న,దర్శనాల లక్ష్మణ్, రుకేష్ రెడ్డి, శ్రీలేఖ, కావేటి జ్యోతి, కందుల సుకెందర్ తదితరులు పాల్గొన్నారు.

## కెటిపిపిలో బీసీ జేఏసీ బంద్ కు సంఘీభావం



**గణపురం, అక్టోబర్ 18(జనంసాక్షి):** తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన బీసీ జేఏసీ బంద్ లో భాగంగా కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ లో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కొండపాక బాల బ్రహ్మాచారి, పిల్లి అశోక్, సుమన్ కుమార్, అనిల్, దయాకర్,కుమార్, సమ్మయ్య, రాజేందర్,మూర్తి, సతీష్,శంకరయ్య తదితరుల ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. కోర్టులు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పై ఇచ్చిన తీర్పును సమీక్షించి, బీసీలకు న్యాయం జరిగే విధంగా విద్యా, ఉద్యోగాలలో, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ వెంటనే కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## శ్రీ భద్రకాళి గోశాలకు ఆవు దూడల అందజేత



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్దిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానం గోశాలకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృమూర్తి దొంతి కాంతమ్మ, తండ్రి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం ఆవు మరియు దూడను దేవాలయ ధర్మకర్తలు తాను పునూరి వీరన, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, ఓరుగంటి పూర్ణ చందర్, మయూరిరామేశ్వరరావుల సమక్షంలో దేవాలయ సిబ్బంది కాంతికుమార్ పర్యవేక్షణలో శనివారం దేవాలయ గోశాలలో అందజేశారు. ఈ మేరకు ఆలయ ఈవో రామల సునీత ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ జన్మదిన వేడుకలు

**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** స్టేషన్ ఘనపూర్ పట్టణకేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం లో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు గోరంట్ల యాదగిరి ముదిరాజ్ అధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ చైర్మన్, ఎం ఎల్ సి, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కొమురయ్య, శివుని పల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘ ప్రధానకార్యదర్శి చెన్నూరు వెంకటేశ్వ ర్లు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరు అయి కేక్ కట్ చేసి విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు పిట్టల అనిల్, సభ్యులు నీల శివ లింగం ముదిరాజ్, దారం నాగరాజ్ ముదిరాజ్, అంగన్ వాడి టీచర్లు సునీత,రాణి, ఆయా రాజేశ్వరి పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని తలపెట్టిన బందు సంపూర్ణం



**ఏటూరునాగారం, అక్టోబర్ 18(జనంసాక్షి):** రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన బందుకు సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి ఇతర పార్టీలు ప్రజాసంఘాలు ఏటూరు నాగారం మండల కేంద్రంలో జరిపిన బంద్ ఎవరి మీద చేశాయని ఎవర్ని ఉద్దేశించి చేశాయని ఒకవైపు అసెంబ్లీలో బిజెపి ఎమ్మెల్యేలు, ఎంపీలు మద్దతు తెలియజేసి కేంద్రంలో బిజెపి దానికి అడ్డు తగులుతుందంటే దొంగల చందనంగా ఉందని ఈ ద్వంద్వ వైఖరి, రెండు నాలుకల ద్వారని మానుకొని కేంద్రంపై ఒత్తిడి పెంచి బీసీ రిజర్వేషన్ 42% అమలుకు ఢిల్లీలో అఖిలపక్షం (జేఏసీ) పక్షం ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద పోరాడాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ బిజెపి నాయకులకు. కార్యకర్తలకు హితవు పలికారు. ఎస్సీ, ఎస్టి ఏదైతే ఆర్థికంగా సామాజికంగా ఇబ్బంది పడుతున్నారో, బీసీ జనాభా కూడా అదే విధంగా సామాజికంగా. ఆర్థికంగా వివక్షకు గురి అవుతున్నారని అందుచేతనే రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీ జనాభా కు 42 శాతం రిజర్వేషన్ చట్టాన్ని ఆమోదించి తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని. దీన్ని ఆమోదించకుండా అడ్డుపడుతున్న బిజెపి వైఖరిని ఖండిస్తున్నామని ఆయన అన్నారు. శనివారం జరిగిన బందుకు స్వచ్చందంగా సహకరించిన వ్యాపారులకు, ప్రజలకు సిపిఎం పార్టీ మండల కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు టిఎల్ రవి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు యండి యాకూబ్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కర్నే లాజర్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యుడు గోగు మల్లయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యుడు నాయిని కృష్ణ, సూడిది సమ్మయ్య, ఉమేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘన్పూర్ లో తెలంగాణ బీసీ బంద్ విజయవంతం

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 18 (జనంసాక్షి) :** బీసీ సంఘాల ఆధ్వర్యంలో 42 శాతం బిసి రిజర్వేషన్ సాధనకై చేపట్టిన తెలంగాణ బీసీ బంద్ స్టేషన్ ఘన్ పూర్ డివిజన్ కేంద్రంలో అన్నిరాజకీయ పార్టీల నాయ కులు పాల్గొని బీసీ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. బంద్ సందర్భంగా వ్యాపార వాణి జ్య సంస్థలు స్వచ్చందంగా బందుపాటించి కార్యక్రమం లో పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, సిపిఎం, సిపిఐ తదితర పార్టీల నాయకులు,బీసీ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి బండ ప్రకాష్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 18 (జనంసాక్షి):** తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ 71వ జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని గిర్నిబావి లో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొన్నం మొగిలి ముదిరాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి బండ ప్రకాష్ ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎన్నారై సెల్ కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ ముదిరాజ్, దుగ్గొండి మండలం అధ్యక్షులు పల్లె రమేష్ ముదిరాజ్, సార రాములు ముదిరాజ్, బీసీ జాక్ కన్వీనర్ బండారి ప్రకాష్ ముదిరాజ్, మాజీ ఉప సర్పంచ్ నేదురి రాజేందర్ ముదిరాజ్, వరంగంటి తిరుపతి, నీరటి మురళి, ఒరంగంటి కుమారస్వామి, గొర్రె శీను, దండు రాజు, మేక అనిల్, జెట్టబోయిన రాజు, తెప్ప శంకర్, పొన్నం వంశీ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం కొత్తకొండ



**భీమదేవరపల్లి అక్టోబర్ 18(జనంసాక్షి) :** మండలంలోని కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థు ల అపూర్వ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. 25 ఏళ్ల క్రితం పాఠ శాలలో కలసి చదువుకున్న రోజులను ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. ఒకరికొకరు తమ కష్టసుఖాలను పంచుకున్నారు. ఆటపాటలతో హాస్యాలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా గడిపారు. గురువులు బోధించిన పాఠశాల విషయాలను నెమరువేసుకుంటూ వారిపట్ల కృతజ్ఞతాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తిరుపతయ్య, సోమలింగం, నరసయ్య,అజయ్, ఎల్లయ్య, చంద్రమౌళి, రమేష్,మొగిలి గురువులతో పాటు అటెండర్ పోచయ్య లను ఘనంగా సన్మానించారు. తరువాత అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. అంతకుముందు మరణించిన ఉపాధ్యాయులు సహ విద్యార్థులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమాన్ని సిద్దమల్ల అశోక్, ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులు సమన్వయం చేశారు.కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు.

# గిర్ని బావి సెంటర్లో బీసీ బంద్ కార్యక్రమం విజయవంతం



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 18 (జనం సాక్షి):** బీసీ బంద్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు మరియు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు గిర్ని బావి కేంద్రంలో బీసీ బంద్ సంపూర్ణంగా ప్రశాంతంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ బంద్ కార్యక్రమంలో బందుకు సహకరించిన వ్యాపార వాణిజ్య ఉద్యోగ వర్గాలకు మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని దుగ్గొండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ అధ్యక్షతన నిర్వహించిన రస్తారోకో ధర్నాలో పాల్గొని బంద్ సక్సెస్ అయ్యేలా కృషి చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై సంఘీభావం తెలిపారు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు న్యాయం చేయాలని 42శాతం రిజర్వేషన్ ఆర్డినెన్స్ చేసి రాష్ట్రపతికి గవర్నర్ కి పంపించిందన్నారు. బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. బిజెపి ప్రభుత్వం బీసీలను పట్టించుకోకుండా 42శాతం రిజర్వేషన్ను అడ్డుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో బీసీలకు న్యాయం చేయాలని 42శాతం రిజర్వేషన్ ఉద్యమం మొదలుపెట్టిందన్నారు. మండల పార్టీ అధ్యక్షులు చుక్క రమేష్ మాట్లాడుతూ బీసీల న్యాయం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు టిఆర్ఎస్ బిజెపిల ద్వంద వైఖరి లో పైక రాజకీయాల ఒప్పందంతో 42శాతం రిజర్వేషన్ కానీయకుండా బిజెపి టిఆర్ఎస్ కలిసి బీసీలకు అన్యాయం చేస్తుందని తెలిపారు. పార్టీలకతీతంగా బీసీలంద రేకమై 42శాతం రిజర్వేషన్ కోసం ఎల్లవేళలా కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎర్రల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరు కిరణ్ రెడ్డి, ఓలిగ నర్సింగరావు, ఇంగోలి రాజేశ్వరరావు, డైరెక్టర్ ధంజా నాయక్, మాజీ ఎంపీపీ బూరుగు రవీందర్, మండల నాయకులు జంగిలి రవి, ఆవుల నరసింహారెడ్డి, అమ్మ రోహిత్, పొగాకు వెంకటేశ్వర్లు, కూర తోట సురేష్, బండారి రమేష్, అజ్మీర తిరుపతి, పసుల సదానందం, పుచ్చకాయల బుచ్చిరెడ్డి, తిరుపతి,జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పొదిలా నరేష్, బ్లాక్ యూత్ అధ్యక్షులు బొమ్మినేని భరత్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాగం శివాజీ, జంగిలి నగేష్, కోరే రాజేష్ మండల యూత్ అధ్యక్షులు కొత్తకొండ రవి వర్మ వర్కింగ్ ప్రెసిడెంట్ సుకిన నాగరాజు, హింగే సంతోష్ ఎర్రల కమలాకర్ కోరికల ప్రశాంత్ బండారి ప్రకాష్ మండల యూత్ నాయకులు కొలుగూరి సుమంత్ మేక అశోక్ గాండ్ల ప్రతీష్ బొల్లం వెంకన్న మైపాల్ బూం గల రాజాబాబు ఎండి చాంద్ భాషా మలాల్ రావు వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు, నాయకులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# మండలంలో బీసీ బంద్ విజయవంతం



**భీమదేవరపల్లి:అక్టోబర్ 18(జనం సాక్షి)** బీసీ సంఘాల పిలుపుతో శనివారం నిర్వహించిన బీసీ బంద్ భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో శాంతియుతంగా విజయవంతంగా ముగిసింది .ఉదయం బీసీ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి బీసీ ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.అంబేద్కర్ చౌరస్తా పరిసరాల్లో వ్యాపారులు దుకాణదారులు స్వచ్ఛందంగా తమ వ్యాపారాలు మూసివేశారు. రవాణా వ్యవస్థపై స్వల్ప ప్రభావం తప్ప ప్రజల సహకారంతో బంద్ ప్రశాంతంగా సాగింది. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుని భద్రతా ఏర్పాట్లు చేశారు.బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు విద్యా రంగంలో రాయితీలు వంటి డిమాండ్లతో బంద్కు పిలుపునిచ్చారు. మండల కేంద్రం పరిసర గ్రామాల్లో వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మూసివేయబడ్డాయి.ఈ సందర్భంగా బీసీ సంఘ నాయకుడు డాక్టర్ ఎద్దులపురం తిరుపతి మాట్లాడుతూస్వతంత్ర భారతదేశం ఏర్పడిన 39 ఏళ్లలో బీసీల హక్కులు ఇంకా పూర్తిగా సాధించలేకపోయాం. తమిళనాడు, బీహార్,ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులుగా ఉన్నారు.కానీ తెలంగాణలో ఇప్పటివరకు ఆ స్థాయి రావడం విచారకరం అన్నారు.ఇప్పటికైనా బీసీలకు తగిన హక్కులు ఇవ్వాలి. రిజర్వేషన్లు తగ్గించరాదు. మాకు 62 శాతం హక్కు వస్తుంది. తెలంగాణలో బీసీ ముఖ్యమంత్రి అవ్వాల్సిన సమయం వచ్చింది అని స్పష్టం చేశారు. బంద్ విజయవంతమైందని, బీసీలకు తగిన హక్కులు లభించే వరకు పోరాటం కొనసాగుతుందని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మండల సురేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆదరి రవీందర్ సిపిఐ మండల అధ్యక్షులు ఆదరి శ్రీనివాస్

# మృతుల కుటుంబాలను పరామర్శించిన అక్కెనపల్లి బాలరాజు



**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 18 ( జనం సాక్షి ) :**మండలంలోని తాటికొండ గ్రామంలోబిపండుగ రాజు గుండెపోటుతో, తెల్జురి ఎల్లమ్మ అనారోగ్యం ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు అక్కేనపల్లి బాలరాజు శనివారం తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ఆదేశానుసారం గ్రామానికి చేరుకొని మృతుల కుటుం బాలను పరామర్శిం చారు.బాధితకుటుంబాలకు మనో ధైర్యాన్ని అందివ్వడమే ధ్యేయంగా పండుగ రాజు, తెల్జురి ఎల్లమ్మ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళు లర్పించి, అట్టి కుటుంబాలకు ఒక్కొ కుటుంబానికి 50 కేజీల బియ్యం చొప్పున 100 కిలోల బియ్యం అందిం చారు. ఈ కార్యక్రమంలో నాయకులు అక్కేనాపెల్లి భిక్షపతి, మేకల మలేష్ యాదవ్, ఎడమ కట్టమల్లు, దాసరి మొండాయ్య, మరపాక మనోహర్, సాదం కుమార్, ఎడమ కుమార్, ఎడమ రమేష్,లునావత్ జయపాల్,పిడుగు రవి యాదవ్,గుగులోత్ సమ్మన్న, సాయిరెడ్డి బాలరాజు, నీల కుమార్,నీలా శ్రీను, పెరబో యిన కుమార్ యాదవ్,కుంబోజు సాంబరాజు,దాసరి యాదగిరి యాదవ్, ఎసర్ల సాంబరాజు యాదవ్,బండ రాకేష్, ఎడమ బీమి,తెల్జురి రాజు,వేముల కుమార్, ముంత ఆంజనేయులు, తెల్జురి సాగర్,యర కుముర య్య పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్లకు మద్దతుగా నెక్కొండలో బంద్ సంపూర్ణం

## బీజేపీ ఆధ్వర్యంలో విజయవంతమైన బంద్



**జనం సాక్షి నెక్కొండ,** నెక్కొండ మండల కేంద్రంలోని బీసీ జేఏసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు నేడు నెక్కొండ మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. మండల అధ్యక్షుడు నాయిని అనూష అశోక్ నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నాయకులు, కార్యకర్తలు బంద్లో చురుగ్గా పాల్గొన్నారు. బీసీ రిజర్వేషన్ల పరిరక్షణ, చట్టపరమైన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ఉదయం నుంచే బీజేపీ నాయకులు పట్టణంలోని ముఖ్య కూడళ్ల వద్దకు చేరుకుని బంద్కు మద్దతు తెలపాలని వ్యాపారులను, ప్రజలను కోరారు. స్వచ్ఛందంగానే దుకాణాలన్నీ మూసివేశారు. బస్సులు, ఆటోలు వంటి ప్రజా రవాణా సేవలు నిలిచిపోయాయి. దీనితో మండల కేంద్రంలో ఎక్కడికక్కడ నిర్మానుష్య వాతావరణం నెలకొంది.బీజేపీ మండల అధ్యక్షుడు నాయిని అనూష అశోక్ మాట్లాడుతూ, బీసీల హక్కుల కోసం బీజేపీ పోరాటం కొనసాగుతుందని అన్నారు. బీసీ రిజర్వేషన్లను నిర్వీర్యం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు బీసీలకు అండగా నిలిచినా, రాష్ట్రంలో వారికి న్యాయం జరగడం లేదని పేర్కొన్నారు.సీనియర్ నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ... బీసీలకు రాజకీయ, సామాజిక న్యాయం జరిగే వరకు తమ ఆందోళన ఆగదని స్పష్టం చేశారు. బంద్లో పాల్గొన్నందుకు మండల ప్రజలకు, వ్యాపారులకు, పార్టీ శ్రేణులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ జేఏసీ డిమాండ్లను తక్షణమే అమలు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల బీజేపీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శాంతియుతంగా జరిగిన ఈ బంద్ సాయంత్రం నాలుగు గంటలకు ముగిసింది.

# బీసీ రిజర్వేషన్ల అమలు కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ



**పాలకుర్తి అక్టోబర్ 18 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయ సాధన దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న కీలక నిర్ణయాల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు ఒక మైలురాయిగా నిలుస్తుందని. బ్లాక్ కాంగ్రెస్. మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ. గిరగాలి కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న వారు మాట్లాడుతూ బీసీల అభివృద్ధికి కృషి చేయాలనే సంకల్పంతో ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్లను ఆచరణ రూపంలో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ వర్గాల ఆశలను నిజం చేయబోతున్న తరుణంలో కొందరి వ్యక్తిగత ప్రయోజనాల కారణంగా హైకోర్టు తాత్కాలికంగా జీవోను నిలిపివేయడం నిరాశ కలిగించిందన్నారు. బీసీలకు సరైన న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ ప్రభుత్వం తలవంచదన్నారు. అవసరమైతే సుప్రీంకోర్టు ద్వారా రిజర్వేషన్లు అమలులోకి వచ్చేలా కృషి చేస్తామన్నారు. ఇది రాజకీయ నిర్ణయం కాదని సామాజిక సమానత్వానికి న్యాయానికి సంబంధించిన పోరాటం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# బీసీల బందు సంపూర్ణం

## బందుకు అన్ని పార్టీల మద్దతు

**మహదేవపూర్: అక్టోబర్ 18 (జనంసాక్షి)** బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శనివారం మహదేవపూర్ పలిమెల మండలాలలో బీసీనాయకులు. పలు పార్టీలచెందిన రాజకీయ నాయకులతో పాటు కులసంఘాల నాయకులు వ్యాపారస్తులు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బందులో పాల్గొని బీసీ బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బీసీ బందుకు మద్దతుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. బందులో కాంగ్రెస్ పార్టీ నాయకులు బైకు ర్యాలీగా మండల కేంద్రంలోవెళ్లి బీసీలకు 42% రిజర్వేషన్ కేంద్ర ప్రభుత్వం కల్పించాలని సంపూర్ణ మద్దతు తెలిపారు. మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీసీబందులో పాల్గొని సంపూర్ణంగా మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు కుల సంఘాల నాయకులు వ్యాపారస్తులు విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ సహకరించారు.

# బంద్ సంపూర్ణం


నర్సంపేటలో స్వేచ్ఛ సంస్థల బాధ్యులు గిరి గాని సుదర్శన్ గౌడ్ ఆధ్వర్యంలో..


ఆత్మకూరులో.. బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగళ్ళ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో


చెన్నారావుపేటలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..


చెన్నారావుపేటలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


పాలకుర్తిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో..


పాలకుర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో..


నెక్కొండలో బంద్‌లో పాల్గొన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు


ఏటూరు నాగారంలో..


నేరడగొండలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడె గజేందర్ ఆధ్వర్యంలో..


బూపాలపల్లి : సింగరేణి బీసీ ఉద్యోగులు బందుకు మద్దతు తెలుపుతూ మెమొరండం అందజేశారు.

## కలెక్టర్‌కు సేంద్రీయ రైతుల వినతి



**ఆత్మకూర్, అక్టోబర్ 18 (జనం సాక్షి):** జిల్లాలో సేంద్రియ పద్ధతులలో వ్యవసాయం చేస్తున్న రైతులు జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ను శనివారం ఆమె కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు పండించే ఉత్పత్తులు అమ్ముకోవడానికి శాశ్వత సదుపాయం కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పూర్తి వివరాలను జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అనసూయ కు తెలియ చేసినట్లయితే తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి అనసూయ మిల్లెట్ ప్రమోటర్ నిమ్మల శ్రీనివాస్, నేచురల్ ఆర్గానిక్ రైతు సంత బాధ్యులు భయ్యా సారయ్య, చిన్నాల అనిత, రైతులు ఇంద్రసేనారెడ్డి, వెంకన్న, వినయ్ పాల్గొన్నారు.

## ధన్వంతరి పరివార్ జయంతి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



**పాలకుర్తి, అక్టోబర్ 18(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వరలక్ష్మీనర్సింహస్వామి ఆలయం ఆవరణలో శనివారం నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి పరివార్ జయంతి వేడుకల వాలిపోస్టర్ ను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మం డల అధ్యక్షుడు గొల్లపల్లి సోమశేఖర్ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల ఆరాధ్య దైవం ధన్వంతని పరివార్ అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆలయ అధికారులు, వేదపండితులు డీ.వీ.ఆర్ శర్మ, వెంకటయ్య, ముక్కెర సోమయ్య, జంపాల కృష్ణమూర్తి, గొల్లపల్లి గణేష్. రాజు, గణేష్, పగిడిపాల సోమనారాయణ, అశోక్, మదికుంట్ల నర్సయ్య, వెంకటేశ్ ఉన్నారు.

## పలు కుటుంబాలకు మంత్రి పరామర్శ



**రామకృష్ణాపూర్, అక్టోబర్ 18(జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీ లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారితో మృతి చెందిన కుటుంబాలను రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శనివారం పరామర్శించారు. కుర్మపల్లిలో నివాసం ఉంటున్న కాంగ్రెస్ నాయకులు బైర మల్లేష్ నాయనమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే 16 వార్డు నాయకులు కట్ల రమేష్ మాతృమూర్తి మరణించగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. అదే విధంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మారపెల్లి రాజయ్య, యమహా శ్రీనివాస్ లను పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు ఆర్థిక సహాయం అందజేశారు. మంత్రి వెంట పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, పుల్లూరి కళ్యాణ్, పలిగిరి కనకరాజు, ఎర్రబెల్లి రాజేష్, రామస్వామి, కనకయ్య, సరేష్, మల్లేష్ ఉన్నారు.

## ఘనంగా బాల్క సుమన్ జన్మదిన వేడుకలు




**నస్పూర్(జనంసాక్షి):** బిఆర్ఎస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు,మాజీ ప్రభుత్వ విప్,చెన్నూరు మాజీ శాసనసభ్యుడు బాల్క సుమన్ జన్మదిన వేడుకలను నస్పూర్ పట్టణ కమిటీ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు నస్పూర్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి మేరుగు పవన్ కుమార్,టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి కె సురేందర్ రెడ్డి.శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్ ,పానుగంటి సత్తయ్య,మాజీ కౌన్సిలర్ వంగ తిరుపతి,మాజీ సర్పంచ్ లు గుంట జెగ్గయ్య,జక్కుల రాజేశం,ఎం గట్టయ్య,సీనియర్ నాయకులు పి జనార్దన్,ఆకునూరి సంపత్,అడ్లకొండ రవి గౌడ్,రఫీ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో



**కాళేశ్వరం, అక్టోబర్ 19 (జనంసాక్షి) :** భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మరియు మండల విద్యాశాఖ అధికారి ప్రకాష్ బాబు సందర్శించారు. పదవ తరగతి ప్రత్యేక తరగతులు సక్రమంగా నిర్వహించవలసిందిగా ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సంవత్సరం మెరుగైన ఫలితాలు తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల గణిత సామర్థ్యాలు పరీక్షించారు. వారి వెంట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు బి అన్నపూర్ణ , డి సి ఈ బి సెక్రటరీ కిషన్ రెడ్డి, ఉపాధ్యాయులు రాజేందర్ ,శ్యామ్, శ్రీధర్ సిఆర్పి సతీష్ ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

**టేకుమట్ల అక్టోబర్ 18 (జనంసాక్షి) :** టేకుమట్ల మండల కేంద్రంలోని పంగిడి పల్లి గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహాయ సంచాలకులు గోపాల కృష్ణమూర్తి పాడి రైతులు పశుపోషకులు పశువులన్నిటికీ ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పశువైద్య శాఖ సహాయ సంచాలకులు గోపాలకృష్ణమూర్తి అన్నారు టేకుమట్ల మండలం పంగిడిపల్లి గ్రామంలోని నిర్వహించిన ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమంలో పాల్గొన్నారు, కార్యక్రమంలో చిట్యాల ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు జి వెంకన్న, వెంకట్రావుపల్లి ప్రాథమిక పశు వైద్య కేంద్రం పశు వైద్య సహాయ శాస్త్ర చికిత్సలు వివేక్ కుమార్, టేకుమట్ల మండల పశు ఆరోగ్య ఉపకేంద్రం పశుసంపద సహాయకులు దాసరి శంకర్, గోపాల మిత్రలు కుమార్ రాజేందర్ పాడి రైతులు పశుపోషకులు సమ్మిరెడ్డి, కొమురయ్య, సారయ్య, రాజయ్య, రాములు, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## బూర బాలకృష్ణకు స్నేహితుల చిరు సత్కారం



**ఆత్మకూర్, అక్టోబర్ 18 (జనం సాక్షి):** వృద్ధురాలు పోగొట్టుకున్న డబ్బులను పోలీసులకు అందజేసి తిరిగి వృద్ధురాలికి చేరేలా చేసి మానవత్వాన్ని చూపిన బూర బాలకృష్ణను బాల్య మిత్రులు ప్రశంసల జల్లులు కురిపించారు. ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన బూర బాలకృష్ణ రెండు రోజుల క్రితం బస్టాండ్ వద్ద కటక్షపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు ముత్యాల రాజమ్మ డబ్బులు పోగొట్టుకోగా బాలకృష్ణకు దొరికాయి అయితే బాలకృష్ణ మానవత్వాన్ని చాటుకుని దొరికిన డబ్బును స్థానికపోలీస్ స్టేషన్లో సీఐ సంతోష్ కి అందజేశారు. వారు డబ్బులు పోగొట్టుకున్న రాజమ్మాను వెతికి డబ్బులు అందజేశారు. దీంతో బాలకృష్ణ చిన్ననాటి మిత్రులంతా కలిసి బాలకృష్ణను సన్మానించి ప్రశంసలతో ముంచారు. ఈ కార్యక్రమంలో కక్కెర్ల రాజు, వంగాల భగవాన్ రెడ్డి,తోట దేవేందర్,బరుపట్ల కిరీటి, సముద్రాల సురేష్,బూర రామకృష్ణ, రాజకుమార్ పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ జక్క పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 18 (జనం సాక్షి):** మృతురాలి కుటుంబాన్ని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ ఎన్నికల మండల కన్వీనర్ జక్క అశోక్ పరామర్శించారు. మండలంలోని జల్లి తండాలో జరుపుల ద్వాలి అనారోగ్యంతో మృతి చెందింది. ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు కట్టయ్య, సుధాకర్, శ్రీను, భాస్కర్, చిట్టిబాబు, మోహన్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.